www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం, 24 జూలై 2024 పేజీలు : 4

## మహిళా శక్తి లబ్ధిదారుల ఎంపిక

# పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- స్వశక్తి మహిళా సంఘాల రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- ఎలిగేడు ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి మహిళా శక్తి కార్యక్రమంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ప్రభుత్వం మహిళా శక్తి కింద చేపట్టిన వివిధ కార్యక్రమాలకు లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. మహిళా శక్తి కార్యక్రమం, స్వశక్తి మహిళా సంఘాల రుణాలు వంటి పలు అంశాల పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకు లింకేజ్ రుణాలతో పాడి పశువుల యూనిట్ల పంపిణీ, పౌల్ట్రీ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

మహిళా శక్తి కార్యక్రమం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాల రుణాల లక్ష్యం సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మహిళ సంఘాల ఎన్.పి.ఏ రికవరి పై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మహిళా సంఘాలు బ్యాంకులకు రుణాలు చెల్లించే క్రమాన్ని అనుసరించి అందించే గ్రేడింగ్ సక్రమంగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గడువు లోగా పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్, ఎపిడి సత్యనారాయణ, ఎంపీడీవో వై భాస్కరరావు, తహసిల్దార్ స్వర్ణ, మండల పంచాయతీ అధికారి అనిల్ రెడ్డి, ఐకేపి ఎపిఎం సుధాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● పెద్దపల్లి ప్రతినిధి అక్షరం న్యూస్

## ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఎలిగేడు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బుర్హాన్ మియాపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనీ తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా,పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

2లో..

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- దోర్నకల్ నియోజకవర్గంలో ఆకస్మిక పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ, రికార్ధుల పరిశీలన...



2లో..

## గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి గర్భిణీ మహిళ ఆరోగ్యాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి
- పిల్లల పౌష్టిక లోపం నివారణకు కట్టుదిట్టమైన చర్యలు
- సుల్తాన్ పూర్ పల్లె దవాఖానా, ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఎ.ఎన్.ఎం లు, ఆశా కార్యకర్తలతో సమీక్షించిన కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** జిల్లాలో ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు మండలం సుల్తానూర్ గ్రామంలో ఉన్న పల్లె దవాఖాన, ఎలిగేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి , ప్రజలకు అందిస్తున్న వివిధ వైద్య సేవలపై ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గర్భిణీ మహిళను గుర్తించి 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్

మిగతా2 లో..

# వికారాబాద్ జిల్లాలో 104 కేజీల 530 గ్రాముల గంజాయి కాల్చివేత

- మత్తు పదార్థాల సమాచారం ఉంటే పోలీసులకు చేరవేయాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఐపీఎస్



**వికారాబాద్, అక్షరం న్యూస్ :** వికారాబాద్ జిల్లా లో ఇప్పటి వరకు 31 గంజాయి కేసులలో 104 కేజీ ల 530 గ్రాముల పట్టుకొని సిజ్ చేసిన గంజాయిని వికారాబాద్ కోర్ట్ అదేశాల మేరకు మంగళవారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో లో సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ గ్రామం లో ఉన్న మెడికల్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కాల్చి వేయడంజరిగిందని, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎవ్వరు కూడా గంజాయి లేదా ఇతర మత్తు కు అలవాటు పడవద్దు.

మిగతా2 లో..

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి






మహబూబాబాద్ /గార్ల /జులై 23/అక్షరం న్యూస్: మహబూబాబాద్ జిల్లా,డోర్నకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా పాఠశాల, అంగన్వాడి సెంటర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వర్షాకాలం సీజన్లో ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పిహెచ్ సి పరిధిలోని (13) సబ్ సెంటర్స్ ద్వారా ఆరోగ్య కార్యకర్తలు, మండల వైద్యాధికారు లు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేసి విష జ్వరాలు ప్రబలకుండా, సానిటేషన్, వైద్య సూచనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు ఏమైనా విష జ్వరాలు వచ్చాయా అనే విషయమై సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని,లి గ్రామాల వారి గా వైద్య సేవలు అందించే నివేదికను ప్రతిరోజు సమర్పించాలన్నారు. కస్తూరిబా పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని పాఠశాలలో ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని త్రాగునీరు, విద్యుత్తును ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిని గమనిస్తూ తన ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. రాజు తండాలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టిక ఆహారం మెనూ ప్రకారం అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ను సందర్శించారు, దరఖాస్తులను వెంటనే నమోదు చేయాలన్నారు.అనంతరం స్థానిక తహసిల్దార్ , ఎంపీడీవో, వైద్యాధికారులు,పంచాయతీరాజ్, సంబంధిత అధికారులతో వర్షాకాలం (యాక్షన్ ప్లాన్) అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని, అవసరం ఉన్నచోట వైద్య సిబ్బంది ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రై డే పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రణాళిక ప్రకారం సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేయాలని, ఆదేశించారు. అనంతరం చింతల్ తండాను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ సానిటేషన్, వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వైద్యాధికారిణి డాక్టర్ సాధ్విజ, ఎంపీఓ మీర్జా, సిహెచ్ఓ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలి



- సరిపడా డాక్టర్లు సిబ్బందిని నియమించాలి ...
- అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలి ..
- ఐద్వా వైరా పట్టణ కమిటీ డిమాండ్...
- స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ఐద్వా సర్వే.

ఖమ్మం/ వైరా జూలై 23 (అక్షరంన్యూస్): వైరా నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలని, ప్రజలకు అన్నిరకాల వైద్య సేవలు అందించాలని, సరిపడా డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని, అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని ఐద్వా వైరా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చా మణి, గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు సర్వే చేశారు. డాక్టర్ తాతా ఉదయభాను, ఆయుష్ డాక్టర్ డి.జ్ఞానలత, సిబ్బంది, పేషెంట్లు తో మాట్లాడి హాస్పిటల్ లో అందిస్తున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు, సౌకర్యాలు, మందుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా మచ్చా మణి, గుడిమెట్ల రజిత మాట్లాడుతూ హాస్పిటల్ లో ఇద్దరు డాక్టర్లు, 35 మంది స్టాఫ్ పనిచేస్తున్నారని, వీరిలో మహిళా సిబ్బంది 30 మంది ఉన్నారని తెలిపారు. వర్షాకాలంలో హాస్పిటల్లో మందుల కొరత ఎక్కువగా ఉందని, సీజనల్ వ్యాదులు, విషజ్వరాలకు కావాల్సిన అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. మహిళా సిబ్బందికి బాత్ రూమ్స్ కూడా సక్రమంగా లేవని వెంటనే బాత్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, హాస్పిటల్ కు వాచ్ మెన్ లేదని వెంటనే వాచ్ మెన్ ను నియమించాలని, 4 గురు చేయాల్సిన పనిని 30 సంవత్సరాల నుండి ఒక మహిళా సిబ్బందితో చేయిస్తున్నారని, వెంటనే ఎమ్.ఎమ్ పోస్ట్ ను నియమించాలని, ఆశా వర్కర్లకు ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని, టి.బి కేసులను చూసినప్పుడు, ఓ.టిలు చేసినప్పుడు అధనపు జీతం ఇవ్వాలని, ఆశా వర్కర్లకు భీమా సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నర్సింగ్ సూపర్ డెంట్ బి.సునీత, హెడ్ నర్సులు ఏ.రాధ, కృష్ణకుమారి, కే.ఏమిలియా మేరి, ఆశావర్కర్లు మహేశ్వరి, రేణుక, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు.

బుర్హన్ మియాపేట గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.

ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని, ప్రతి గర్భిణీ మహిళ ఆరోగ్యాన్ని వైద్య శాఖ తరపున పక్కాగా ట్రాక్ చేయాలని, రెగ్యులర్ గా వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన మందులు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

గర్భిణీ స్త్రీలకు టీకాలు సకాలంలో అందించాలని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే సిబ్బందితో సమానం చేసుకుంటూ పి.హెచ్.సి పరిధిలో పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పిల్లల ఎదుగుదల పరిశీలించాలని అన్నారు. పి.హెచ్.సి పరిధిలో పోషక లోపాలు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన పోషకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. దోమల వ్యాప్తి అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆశా కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తీసుకునే ఆహారం త్రాగునీరుపట్ల శ్రద్ధ వహించాలని ఆశా కార్యకర్తలు సూచించాలని కలెక్టర్ పేర్కొన్నారు

పి.హెచ్.సి పరిధిలో ఎన్.సి.డి సర్వే గురించి తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన మేర బీపీ షుగర్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని, బీపీ, షుగర్ రోగులకు రెగ్యులర్ గా మందులు అందించి వారిని ఫాలో అప్ చేయాలని అన్నారు.

అనంతరం ఎలిగేడులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ నిధులు సంబంధిత రైతులకు పూర్తిస్థాయిలో చేరేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు.

ఈ సమావేశంలో పి.హెచ్.సి వైద్య అధికారి నెక్సీ క్రిస్టియానా, ఏఎన్ఎం లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో 104 కేజీల 530 గ్రాముల గంజాయి కాల్చివేత

(మొదటి పేజీ తరువాయి)




ముఖ్యంగా యువకులు చెడు లక్ష్యాలను కాకుండా మంచి లక్ష్యాలను ఎన్నుకోవాలని. ఎట్టి పరిస్థితులలో కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని , గంజాయి లాంటి మత్తు పదార్థాలు ముందు ఆనందాన్ని కల్పించిన చివరకు జీవితంలో విషాదన్నే మిగులుస్తాయని అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని, జిల్లాలోని ప్రజలు అందరు కూడా తమ కుటుంబాలలో ఎవ్వరు కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు. తల్లి తండ్రులు తమ పిల్లల అలవాట్లపైన దృష్టి పెట్టి మత్తు పదార్థాలు ఇతర చెడు వ్యసనల జోలికి వెళ్లకుండా చూడాలని, పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున కూడా గంజాయి లాంటి మత్తు పదార్థాల రవాణా, వ్యాపారం, సేవించే వారిపైన దృష్టి పెట్టడం జరిగింది . ఎవరైనా మత్తు పదార్థాలను ప్రోత్సహించిన, సేవించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది,జిల్లాలో ఎవరికైనా %ప్తువ%'%0% పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, మనం అందరం కలసి మన జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చుకొనుటకు మన వంతు బాధ్యతను పూర్తి చేద్దాం జిల్లా ఎస్పీ తెలిపినారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రణయ్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జులై 23 :** ఇటీవల విడుదలైన యూపీఎస్సీ ఫలితాల్లో ఐఏఎస్ గా ఎంపికైన కొయ్యడ ప్రణయ్ కుమార్ మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు.అనంతరం కలెక్టర్ పాలన, విదివిధానాలు ఎలా ఉంటాయి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే దానిపై కలెక్టర్ తో చర్చించడం జరిగింది. ప్రణయ్ తో పాటు అయన సోదరుడు పృథ్వీ కూడా ఉన్నారు.

## ప్రమాద బాధ్యులపై చర్యలు తీసుకోండి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూలై 23 అక్షరం న్యూస్ :** ఓసిపి-2 గని ప్రమాదానికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఓసిపి 2 గని ప్రమాదంపై విచారణ జరుపుతున్న డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ వెంకన్న ని సోమవారం ఆర్జీ 3 డివిజన్ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య కలిసి ప్రమాద వివరాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ మెంబర్ శ్రీకాంత్ రావు, నాయకులు బొడ్డు వినయ్, గండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంపింగ్ యార్డ్ నిర్మాణ పనుల వెంటనే ఆపేయాలి

**- గ్రామస్తుల ఆందోళన**



**మెదక్, బ్యూరో, హత్నూర, జులై, 23( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్ల మాచు నూర్ గ్రామంలో శివారిలో సంగారెడ్డి మున్సిపల్ డ్రంప్ యాడ్ నిర్మాణ పనులను మోడల్ స్కూల్ వద్ద డంపింగ్ యార్డ్ నిర్మిస్తామని అధికారులు భూమిని చదురు చేయగా అది తెలుసుకున్న గ్రామస్తులు మా వద్ద డంపింగ్ యాడ్ దుర్వాసన వలన మా గ్రామంలో రోగాలకు గురి అవుతారని గ్రామ ప్రజలు ఆందోళన చేస్తూ అడ్డుకున్నారు సంగారెడ్డి నుంచి తెచ్చిన చెత్తను మా గ్రామం శివారిలో వేయడం సరికాదని వెంటనే పనులను ఆపేయాలని డిమాండ్ చేస్తూ తెలిపారు.

# బడ్జెట్ లో తెలంగాణ కు రాష్ట్రానికి నిరాశనే..

**-తెలంగాణ కు మళ్ళీ అదే మొండిచెయ్యి దక్కింది**

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి జూలై 23 అక్షరం క్రైమ్ న్యూస్ :** ప్రతినిధి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు నిర్మల సీతారమన్ 48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ ఉత్తరాది రాష్ట్రాలకు ఆంద్రప్రదేశ్ కు మాత్రమే పెద్దపీట వేశారు. కేంద్ర ప్రభుత్వం పదకొండవ సారి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఉందా లేద అనే అనుమానం ఇక్కడి ప్రజలకు కలుగుతుంది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరచిన హామీలను అమలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చెయ్యాలని అనేకసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం ఇక్కడి ప్రజలకు తెలియనిది కాదు.

బడ్జెట్లో తెలంగాణ ముచ్చటే లేదు..!

కనీసం ఈసారి అయిన బడ్జెట్ మన తెలంగాణ రావలసిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, అదేవిధంగా పోలవరం కోసం ప్రత్యేక నిధులు పెట్టినట్లు తెలంగాణ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేక నిధుల కేటాయిస్తారు కావచ్చునని అలాగే ఆంద్రప్రదేశ్ కోసం విశాఖపట్నం- చెన్నై, ప్రకాశం జిల్లా నుండి బెంగుళూరు వరకు పారిశ్రామిక కారిడార్ల కోసం ఈబడ్జెట్ లో ప్రస్తావించినట్లు తెలంగాణకు కూడ ఎప్పటినుండో అడుగుతున్నా పారిశ్రామిక కారిడార్ల కోసం ప్రత్యేక నిధులు ఇస్తారు కావచ్చు అనీ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఎదురు చూసినారు కానీ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల మీద ఎం కక్ష్య ఉందో తెలియదు కానీ బిజెపి నాయకత్వంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలను ఈ బడ్జెట్ నిట్ట నిలువుగా ముంచింది.

బడే బాయ్ రాష్ట్రానికి అన్యాయం చేశాడు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడేబాయి ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇద్దరు కలిసి ఇక్కడి ప్రజలకు గాలికి వదిలేశారు.ఇక్కడి నుండి పదహారు స్థానాలు గెలిచిన బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలు తెలంగాణ ప్రజల కోసం బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడ సాధించాలేక పోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కేవలం బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అవుతాయి అనేది కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ద్వారానే తెలుస్తుంది స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్న విషయం తెలంగాణ ప్రజలకు అర్థం అయ్యింది. గులాబీ సైనికులు ఎంపీ లుగా పార్లమెంట్‌లో ఉంటే కేంద్రం ప్రభుత్వానికి గట్టిగా ఇక్కడి ప్రజల గోంతుకగా తమ వాణిని భాణిని బలంగా వినిపించే వాళ్ళని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఈ రహదారిపై ప్రయాణించేది ఎలా.?

**- కష్టసాధ్యంగా నార్సింగి మున్సిపాలిటీ రోడ్లపై ప్రయాణాలు**

**- సమస్య పరిష్కరించడంలో వైఫల్యం చెందుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు**

**- రోడ్డు సమస్యతో నిత్యం నరకం చూస్తున్నామంటూ ఆందోళన చెందుతున్న ప్రజలు**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 23/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీలో రోడ్ల దుస్థితిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. పట్టించుకోవాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు తమకే మి పట్టిందిలే అన్న చందంగా వ్యవహ రిస్తుండటంతో నార్సింగి మున్సిపాలిటీలో రోడ్లు అతకుల బొంతగా మారాయని ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ సమీపంలో రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా నార్సింగ్ నుంచి మణికొండ వెళ్లే ప్రధాన రహదారిపై గుంతల రోడ్డు కావడంతో బైక్ స్కిడ్ అయి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు తెలుపుతున్నారు. ఓట్లు అడగడంలో ఉన్న శ్రద్ధ పనిచేయడంలో ప్రజా ప్రతినిధులు చూపడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు ఇంత అధ్వాన్న స్థితిలో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం చోటుచేసుకుంటేనే అధికారులు స్పందిస్తున్నారని, ఈ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటే కొందరు గాయాలకు గురవుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. ఈ రోడ్ల దుస్థితిని మార్చే నాధుడే లేడా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

# మందుబాబులకు అడ్డాగా మారిన తల్లాడ మరుగుదొడ్లు..







**- ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడంతో ఈ దుస్థితి..**



**ఖమ్మం/తల్లాడ జూలై 23 (అక్షరంన్యూస్):** తల్లాడలో నూతనంగా లక్షలాది రూపాయలతో నిర్మించిన ప్రజా మరుగుదొడ్లు ఆకర్షణకే ప్రత్యేకంగా నిలిచాయి. పేరుకే మరుగుదొడ్లు కట్టించారు కానీ వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురాక పోవడంతో ఈ మరుగుదొడ్లు మందు బాబులకు అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో మందుబాబులు ఆ మరుగుదొడ్లు వద్ద మందు తాగి ఆ సీసాలను అక్కడే పడేస్తున్నారు. ఆ మరుగుదొడ్లను వాడకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రానికి వచ్చే ప్రజల కోసం నిర్మించిన ఈ మరుగుదొడ్డిని ఇప్పటివరకు ఎందుకు అందుబాటులోకి రావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని, మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ ప్రాంత ప్రజలు ముక్తకంఠలతో కోరుతున్నారు.

# అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి





**- వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**

**వికారాబాద్, జులై 23,అక్షరం న్యూస్ :**

ఆషాడ మాసం బోనాల సందర్భంగా శివారెడ్డి పెట్ మాజీ %రూజా% చైర్మన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ తాండలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్%అ% హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, కౌన్సిలర్ మొముల స్వాతి రాజ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్నారెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, పరశురాం నాయక్, మాలే లక్ష్మణ్, మొముల రాజ్ కుమార్, మల్లికార్జున్ గౌడ్, రవి నాయక్, సందీప్, రమేష్ నాయక్, బాబ్యా నాయక్, నరేందర్ నాయక్, స్థానిక నాయకులు, ప్రజలు, భక్తులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 23/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీకి చెందిన పద్మజ రామ్మోహన్, సరస్వతి లకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి ఎంతో చొరవతో పని చేయడం జరుగుతుందని వివరించారు. అందులో భాగంగా మంజూరైన నిధులను లబ్ధిదారులకు అందిస్తున్నామని వివరించారు. అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు చేరేలా చూస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ మల్లేష్, కౌన్సిలర్లు బుదోళ్ల కావ్య శ్రీరాములు, శైలజ, నాయకులు బషీర్, ఏర్పుల కుమార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలుకలపల్లి గేట్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**జ్యోతి నగర్ జులై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** : ఎన్టిపిసి రిజర్వాయర్ పై ఉన్న బూడిద టెండర్ ను ప్రభావిత ప్రాంతాలైన లక్ష్మీపూర్,ఎల్కపల్లి,గుంటూర్ పల్లి,మారేడుపాక గ్రామాలకు ఇవ్వకుండా ఆన్లైన్ టెండర్ పిలవడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం రామగుండము శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాలతో ఎల్కలపల్లి గేట్లో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ప్లకార్డులు ధరించి బూడిద టెండర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ టి పి సి ఎస్ఐ సతీష్ గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఎన్టిపిసి అధికారులు వచ్చి ధర్నా చేస్తున్న వారితో మాట్లాడారు.. ధర్నా లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ



ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి , ఎన్టిపిసి కాంగ్రెస్ అధ్యక్షుడు అసిఫ్ పాషా
తదితరులు పాల్గొన్నారు. .ఆన్లైన్ టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేసి ప్రభావిత ప్రాంతాలకు వెంటనే బూడిద టెండర్లను ఇవ్వాలని యాజమాన్యాన్ని హెచ్చరించారు.,సొసైటీ లు ఏర్పాటు చేసి ప్రజల ద్వారానే బూడిదను ఇవ్వాలని ఎమ్మెల్యే ఆకాంక్ష అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మాజీ సర్పంచ్లు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు,వివిధ విభాగాల అధ్యక్షులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో వృధాగా ఉన్న పాఠశాల భవనాన్ని పరిశీలించిన సంక్షేమ శాఖ అధికారులు



**జ్యోతి నగర్ జులై 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మల్కాపూర్ గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను అంగన్వాడీ కేంద్రానికి కేటాయించి నూతన భవనాన్ని నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నేత మహమ్మద్ రహీం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతోకలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్ పాత స్కూల్ బిల్డింగ్ ని పరిశీలించారు. నూతన భవన నిర్మాణం కోసం శిథిలావస్థకు చేరిన బిల్డింగ్ నీ కూల్చి వేయాలని మున్సిపల్ కమిషనర్ కి తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ మాత కల్యాణోత్సవం



**మెదక్, బ్యూరో, కౌడిపల్లి, జూలై, 23( అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ మాత కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముఖ్య అతిథులకు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకురాలు సుహాసిని రెడ్డి జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శేషసాయి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలను పరిష్కరిస్తాం

**- జలమండలి జీఎం మహేందర్ నాయక్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 23/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని జలమండలి జిఎం మహేందర్ నాయక్ వెల్లడించారు. మంగళవారం ఆయన వార్డులో స్థానిక కౌన్సిలర్ ఉషారాణితో కలిసి పర్యటించారు. వార్డులో స్థానికులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను గురించి అడిగి తెలుసుకన్నారు. నీటి సరఫరా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి నీటిని సరఫరా చేయాలని లైన్మెన్ కి సూచించారు. వార్డులో మహిళలను నీటి సరఫరా, సమయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు మహిళలు మాట్లాడుతూ... గతంలో నీటి సమస్య తీవ్రంగా ఉండేదని ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు రావడం జరుగుతుందని చెప్పారు. కానీ మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని రోజు విడిచి రోజు నీళ్లు వదలాలని జీఎంతో చెప్పారు. తొందరలోనే రోజు విడిచి రోజు నీళ్లు వదులుతామని నీటి సరఫరా లో ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీటి సరఫరాను మున్సిపాలిటీలలో మెరుగు పరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ..ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నీటిని సకాలంలో సరఫరా చేసేలా చూస్తామన్నారు. ఈ మేరకు అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం మహేందర్ నాయక్, ప్రవీణ్ కుమార్, వార్డు ఆఫీసర్ మంజుల, సూపర్వైజర్ జనార్దన్ రెడ్డి, లైన్ మెన్ వెంకటేష్, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.